మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలంలో అమలపాడు గ్రామానికి చెందిన దున్న అప్పారావు ఇటీవల తమిళ నాడు రాష్ట్రంలో ఉపాధి కోసం రైలులో వెళ్తుండగా కాలు జారి పడి పోవడంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఉద్దానం హెల్పింగ్ సొసైటీ 20 వేల రూపాయలు మృతుని భార్య సంధ్యకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో కె.విజయకుమార్, కమల, సంతోష్, సావిత్రి, మహాలక్ష్మిలు పాల్గొన్నారు.

రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

రాష్ట్ర గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర - పలాస : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గతంలో వెనక్కి వెళ్లిపోయిన విదేశీ దిగ్గజ సంస్థలు తిరిగి రాష్ట్రంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తున్నాయని రాష్ట్ర గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం పలాస టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో విదేశీ పెట్టుబడి సంస్థలు వైకాపా విధ్వంసర పాలన చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టటానికి ఇష్టపడక వెనక్కి వెళ్లిపోయాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ చేసిన ప్రయత్నాలు ఫలితంగా నేడు విదేశీ పెట్టుబడి సంస్థలు పరిశ్రమలు పెట్టడానికి ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నాయన్నారు. సుదీర్ఘ తీరప్రాంతం గల ఈ ప్రాంతంలో తొందరలోనే పోర్టు పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతో ఈ ప్రాంతానికి కార్గో ఎయిర్ పోర్టు రానున్నదన్నారు. దీనిపై కొంత మంది రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, ఎయిర్ పోర్టు ఈ ప్రాంతానికి రావడం వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలుతో పాటు ఎంతో అభివద్ధి చెందుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వైకాపా పాలనలో అమ్మకానికి ప్రయత్నిస్తే కూటమి ప్రభుత్వ హయాంలో కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి స్టీల్ ప్లాంట్ లాబాల బాటలో పెట్టడం జరిగిందన్నారు. అదే విదంగా గతంలో వెళ్లిపోయిన విశాఖ రైల్వేజోన్ శ్రీకారం చుట్టింది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. పలు ఇరిగేషన్ ప్రోజెక్టులతో అన్ని ప్రాంతాలకు సమానంగా అభివద్ధికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా యువ నాయకులు నారా లోకేష్ వివిధ కంపెనీలతో చర్చించి పరిశ్రమలు ఏర్పాటుకు కషి చేస్తున్నారన్నారు. వైకాపా చేసిన అనేక స్కామ్ లు బయట పడుతున్న నేపద్యంలో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైకాపా ఐదేళ్ల పాలనలో జిల్లాలకు, రాష్ట్రాలకు చేసిన అభివద్ధి ఏమిటో దమ్ము ధైర్యం ఉంటే చెప్పగలరా..? అని ప్రశ్నించారు. కేంద్రం నుంచి పొలవరం, అమరావతికి నిధులు తెచ్చుకోవడం జరిగిందని, బోగాపురం వద్ద అంతర్జాతీయ ఎయిర్ పోర్టు నిర్మాణం చేపడుతూ అభివద్ధి దిశగా ముందుకు పోతున్నామన్నారు. పవన్ కళ్యాణ్ పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా కేంద్రం నుంచి ఎన్ఆర్ఎన్ నిధులు తీసుకువచ్చి గ్రామ స్వరాజ్యానికి కషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు, లోకేష్ లు కేంద్రం మద్దతుతో ముందుకు సాగుతున్నామన్నారు. పి.4తో రాష్ట్రంలో పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మహిళా ఎమ్మెల్యే అయిన శిరీషపై ఈ ప్రాంత వైకాపా నాయకులు ఎంతో ఇబ్బంది పెట్టారని, ఇక్కడ నల్లబొడ్లురు, బోడికొండ వంటి అవినీతిపై విచారణ చేయిస్తున్నామని బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆగష్టు 15 నుంచి ఉచిత ఆర్టీసీ బస్సు పథకం ప్రవేశపెడుతున్నామని, అన్నదాత సుఖీభవ నిధులు కేంద్రం వేసిన వెంటనే రాష్ట్రం నుంచి మెదటి విడతగా ఏడు వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం ఎంత మంది పిల్లలు ఉంటే వారికి వేయడం జరిగిందని, ఆటో డ్రైవర్లుకు పది వేలు అందించడం జరుగుతుందన్నారు. 30 వేల పల్లెపండగ పేరుతో పనులు చేపట్టి గ్రామాలలో సిమ్మెంట్ రోడ్లు వేసుకోవడం జరుగుతుందన్నారు. సుపరిపాలన తొలి అడుగులో బాగంగా 80 లక్షల ఇళ్లకు ఇంత వరకు వెళ్లడం జరిగిందని, ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, కూటమి ప్రభుత్వ పాలనపై సంతప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, ఎపిటిపిసి చైర్మన్ బజ్జ బాబూరావు, ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

డీఎస్పీను కలిసిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర - టెక్కలి : ఇటీవల టెక్కలి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి.లక్ష్మణరావు ను సోమవారం బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసి దుస్సా లువతో సత్కరించి పుష్పాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ టెక్కలి సబ్ డివిజన్ పరిధిలోని ప్రజా ఫిర్యాదులు పరిష్కారం, మహిళా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, శాంతిని భద్రత పరిరక్షణ, గంజాయి, మాదక ద్రవ్యాలు అరికట్టానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరి నరేంద్ర, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ధూపాన రాజ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన ఉచిత కంటి వైద్యశిబిరం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలంలో అక్కుపల్లి గ్రామంలో శ్రీరామ సేవా సంఘం ఆధ్వర్యంలో శంకర్ పౌండేషన్ శ్రీకాకుళం వారిచే సోమవారం మెగా ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 212 మంది కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే 32 మందికి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు కంటి డాక్టర్లు అంజలి, డాక్టర్ కావ్యరాణిలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజలి మాట్లాడుతూ కంటి ఆరోగ్యం కోసం పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్యాంప్ మేనేజర్ టి.రామారావు, బ్రాంచ్ మేనేజర్ ఆర్.పూర్ణచంద్రరావు, శ్రీరామసేవా సంఘం అధ్యక్షులు మోసా వరప్రసాద్, మాజీ ఎంపిపి సూరాడ మోహనరావు, ఎంపిటిసి బర్రి భూపతి, సింగుపల్లి బాలక్రిష్ణలు పాల్గొన్నారు.

టెక్కలిలో అంబేద్కర్ భవనానికి నిధులు కేటాయించండి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : టెక్కలిలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని దళిత జే.ఏ.సీ నేతలు సోమవారం నిమ్మడలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు వినతి పత్రం అందజేశారు. టెక్కలి డివిజన్ పరిధిలో గల రఘునాథపురం గ్రామ బౌండరీ లో 10 సెంట్లు స్థలంలో అప్పట్లో టి.డి.పి ప్రభుత్వం స్థలాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు మంజూరు చేయడం జరిగిందని, ఆస్థానంలో భవనం నిర్మాణం కోసం ఇప్పుడు ఎమ్మెల్యే కోటా కింద నిధులు మంజూరు చేయాలని, అందుకు మంత్రి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత సంఘాల జే.ఏ.సీ సీనియర్ నాయకులు బోకర నారాయణరావు, ఎడ్ల గోపి, బూరగాన బాబురావు, భోకర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

స్టాలిన్ మాస్టారుకు కవితా పురస్కారం

విశాలాంధ్ర - టెక్కలి : అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో విశాఖ సాగర కవితోత్సవం పేరిట విశాఖపట్నం శుభం ఫంక్షన్ హాల్ నందు 150వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం కార్య క్రమంలో 150 మంది కవులకు సాహితీ పట్టాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్కలికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దూసి ఆంధ్ర స్టాలిన్ కు కవితా పురస్కారం లభించింది. ఇటీవల కార్గిల్ దివస్ ను పురస్కరించుకొని కార్గిల్ యుద్ధంలో అమరులైన 527 మంది వీర సైనికులకు అంకితమిస్తూ వీర సైనికా నీ త్యాగం అమరం అను శీర్షికన తాను రాసిన కవితకు ఈ పురస్కారం లభించిందని స్టాలిన్ మాస్టారు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి డా.టీ. పార్థసారథి, జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరీ భూషణం, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత మరియు విశాఖ జిల్లా అధ్యక్షులు కొలచిన రామ జగన్నాథం, కార్యవర్గ సభ్యులు మరియు కవులు కళాకారులు పాల్గొన్నారు. ఈ పురస్కారం లభించడం పట్ల శ్రీ ప్రజా చైతన్య కళా సమితి ప్రతినిధులు చిలుకు కృష్ణారావు, యు గణపతి రావు, మూల తాతయ్య, బమ్మిడి కృష్ణారావు, అనిశెట్టి చిట్టన్న, ఎం పద్మనాభరావు, ఆర్ రమేష్ కుమార్, ఆర్.వి రమణమూర్తి, వాడాడ శ్రీనివాసరావు, గౌడు మోహనరావు, దూసి పూర్ణిమ, సాహిత్య సాంస్కృతిక సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు జీవి రెడ్డి మాస్టారు, బి.అయ్యబాబు, విశ్రాంత ఉపాధ్యాయులు డి.వీరాస్వామి రెడ్డి, పలువురు పెద్దలు అభినందించారు.

హామీలతో మోసం చేసిన కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - మందస : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు హామీలతో మోసం చేసిందని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఎంపీపీ డొక్కరి దానయ్య, మందస మండల వైసీపీ అధ్యక్షులు దల్లి జానకి రెడ్డి, జడ్పీటీసీ సవర చంద్రమ్మ, విమర్శించారు. సోమవారం మందసలో బాబు షూరిటీ..మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గత ఏడాది జరిగిన పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజలకు ఎన్నో సాధ్యం కానీ మోస పూరితమైన హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేశారని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కార్మికులు రైతులు విద్యార్థి రంగం నిరుద్యోగులు కూటమి ప్రభుత్వం వల్ల తీవ్రంగా నష్టపోయి మోసానికి గురి అయ్యారని అన్నారు.కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారిని వేధింపులకు కూటమి ప్రభుత్వం గురిచేస్తుందని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించారని, రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ప్రజలకు రక్షణ కరువైందని కూటమి ప్రభుత్వం అన్యాయాలను ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల హక్కులను హరిస్తుందని,కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు నిలదీయాలని కోరారు. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చింతాడ గణపతి, కర్రి గోపాల్ కృష్ణ, గౌడు కూరా, బత్తిన లక్ష్మణ్, ఎస్. జగన్, ఎస్. కిషోర్, ఎస్. మోహన్ రావు, జి. తిరుపతి రెడ్డి, మందస సర్పంచ్ చెరుకుపల్లి ఎల్లమ్మ లక్ష్మణ రావు,తలగాన హరికృష్ణ తో పాటు మండలంలో గల సర్పంచ్ లు ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చని సీఎం చంద్రబాబు

మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర - హిరమండలం : ఎన్ని కల్లో ఇచ్చిన హామీలు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నెరవేర్చ లేదని పాత పట్నంమాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి దుయ్యబట్టారు సోమవారం మండల కేంద్రం మైన హిరమండలం మేజర్ పంచాయతీలో బాబు షూరిటీ- మోసం గ్యారంటీరీ కాల్ చంద్రబాబు.. మేనిఫెస్టో అనే కార్యక్రమంసోమవారం ఉదయం 10 గం ల నుండి పాతపట్నం మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతి ఆధ్వర్యంలో జరిగింది. హిరమండలం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకట రామకృష్ణా, పర్యవేక్షణలో.. బాబు షూరిటీ...మోసం గ్యారంటీ గడపగడపకు ప్రసారం ద్వారా రెడ్డి శాంతి ప్రజలను చైతన్యపరిచారు ఈ కార్యక్రమం హిరమండల మండలవైసీపీ అధ్యక్షుడు మీసాల వెంకట రామకృష్ణపర్యవేక్షణలో బాబు షూరిటీ మోసం గ్యారంట గ్రామస్థాయిలో పంచాయతీ సర్పంచుల అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి అందవరం వెంకట్ సురేష్,హిరమండలం పంచాయతీ సర్పంచ్ దేవుదల సుందరమ్మ, గొట్ట సర్పంచ్ ఆరుద్రమ్మ, జ్యోతి, చొర్లంగి సర్పంచ్ ధర్మాన లక్ష్మిధనుంజయ, అవలంగి సర్పంచ్, పాండ్రిటి పల్లవి, కళ్లట సర్పంచ్ లావేటి లీలావతి, తుంగతంపర సర్పంచ్ చింతం నరసింహులు గ్రామ సర్పంచుల అధ్యక్షతన గడప గడపకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం వైస్ ఎంపీపీ వంగపల్లి చిన్నారావు సావిత్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏవి సురేష్, మండల కో ఆప్షన్ మెంబర్ విష్ణు పండ, ఎంపీటీసీ సభ్యులు, లుకలాపు సావిత్రి ప్రసాద్, సర్పంచులు మూకళ్ళ చిన్నయ్య, వంజరాపు చిరంజీవి, పెద్ద గూడ సర్పంచ్, సవర శైలేష్, ఉప సర్పంచ్, వెలమల బాలరాజ్,ఎక్స్ జడ్పిటిసి ప్రతినిధి, లోలుగు లక్ష్మణ, మీసాల రామారావు సర్పంచ్ మీసాల శంకర్, సింహ పాపయ్య, గొర్లె తిరుపతి, గాడే సుధీర్ లోకలాపు శ్రీనివాస్ అంగూరు భాస్కర్, మామిడి గంగాధర్, చక్క బాలకృష్ణ, సైలాడ పాపారావు, నక్క ఆనంద్ రావు, ఒంకుల కృష్ణ పెద్దింటి గోపాలం, సవర జమ్మయ్య లొట్టి వెంకట్రావు, రాడ లక్ష్మీనారాయణ, వాకాడ ఊర్మిళ, వార్డ్ మెంబర్, తోనంగి తవుడు, పుల్ల, వెంకటరమణ, పుప్పాల మురళి, వార్డ్ మెంబర్ సమ్మేనా కృష్ణ, తామాడ రామారావు బాలగ వెంకటరమణ, వాకాడ రెడ్డి, కేలం నరసింహమూర్తి, పతివాడ రమణ, బలగహరి, ధనుపురం తేజ, పోలాకి చందు, నరేష్, పొట్నూరు సింహాచలం, సాధు సింహాచలం వారణాసి సింహాచలం, తోనంగి రమేష్ సూరవు జగదీష్, తోనంగి జగది, పాయల స్వాతి, బొడ్డు కమల, వాకాడ ఉష, ఎర్ర శ్రీదేవిలో నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు అందించాలి

విశాలాంధ్ర - రణస్థలం : మండలంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం తోటపల్లి కాలువ డీఈ లావణ్య మరియు ఏఈ కృష్ణ ప్రసాద్తో నిర్వహించిన రివ్యూ మీటింగ్లో ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు మాట్లాడుతూ రణస్థలం మండలానికి తోటపల్లి కాలువ నీరు చివరి వరకు అందించే ఏర్పాటు త్వరితగతిన చేయాలని కోరారు. అదే సమయం లో టెలిఫోన్ లో ఇదే విషయమై ఈ.ఈ ని సంప్రదించగా రోటేషన్ విధానం లో నీటి పంపిణీ జరిపే ప్రక్రియ జరుగుతుందని త్వరలో నీరు టైల్యాండ్ కు అందుతుందని తెలియజేశారు.

మహిళలకు రక్షణగా శక్తి యాప్

విశాలాంధ్ర - టెక్కలి : మహిళలకు రక్షణగా శక్తి యాప్ ఎంతో ఉపయోగపడుతుందని ఎస్ఐ కే రాము అన్నారు. మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విమెన్ ఎంపవర్మెంట్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోరడానికి ఈ యాప్ ఉపయోగ పడుతుందని తెలిపారు. ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లో తప్పనిసరిగా శక్తి యాప్ ని డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి గోవిందమ్మ, కవిత, ఝాన్సీ రాణి ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

90 లీటర్ల నాటుసారాతో ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర - సోంపేట : శ్రీకాకుళం ఎక్సైజ్ డిప్యూటీ కమిష నర్ ఆదేశాల మేరకు సోంపేట ఎక్సైజ్ సి.ఐ మరియు మొబైల్ సిబ్బంది ఆంధ్రా ఒడిషా అంతరాష్ట్ర కార్ల కదలికల మీద నిఘా ఉంచారు. ఈ నిఘాలో భాగంగా కంచిలి మండలం కేసరపడ గ్రామం దగ్గర ఆంధ్రా-ఒడిషా సరిహద్దు దగ్గర ఒక ఎరుపు రంగు ఇండికా కారు అనుమానాస్పదంగా గమనించి కారుని అదుపులో తీసుకొని పరిశీలించగా అందులో ఒక్కొక్క గోనె సంచిలో 150 నాటుసారా ప్యాకెట్లు చొప్పున మొత్తం ఆరు ప్లాస్టిక్ గోనె సంచులలో 900 నాటుసారా ప్యాకెట్లు స్వాధీన పరచుకొని వ్యక్తులను అదుపులో తీసుకున్నారు. నాటు సారాను రవాణా చేస్తున్న వ్యక్తిని ఒడిషా రాష్ట్రం మున్నిసుపేటకి చెందిన మొగిలి కుమార్ను, ఈ నాటుసారాను అమ్మేందుకు తెప్పించిన కంచిలి మండలం పెద్ద శ్రీరాంపు రంనకు చెందిన లొట్ల జోగారావు ఇద్దరినీ అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కారుని సీజ్ చేశారు. సోంపేట మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రిమాండ్ విధించారు. పట్టుబడిన నాటు సారా విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుంది. కారుతో పాటు సారాను పట్టుకొనటంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బంది మ్యారావు, భాను, అరుణ్, ఉమా పతిలను అభినందించారు. ఈ దాడులలో సోంపేట ఎక్సైజ్ సి.ఐ జీ.వి.రమణ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర - మందస : రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వంతోనే పల్లెలు అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం మందస మండలం లోహరిబంధ పంచాయతీ కొత్తూరులో నూతనంగా నిర్మించిన రెండు తారు రోడ్లను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతం కూటమి ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి చెందుతుందని ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. గతంలో రాష్ట్రంలో పాలించిన టిడిపి ప్రభుత్వ పాలనలోనే ఉద్దానం ప్రాంతం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందిందని గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఈ ప్రాంతం అభివృద్ధి చెందగా నిర్లక్ష్యానికి గురైందని ప్రజా సమస్యలు పూర్తిగా వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి మండల స్థాయి టిడిపి నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులకు పూర్తి స్థాయిలో సాగు నీరు అందించండి

మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : వంశధార ఆయకట్టు కు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఈ మేరకు నిమ్మాడలో గల తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఈ నేపథ్యంలో మంత్రి అచ్చ నాయుడు మాట్లాడుతూ ఎత్తిపోతల పథకాల నుంచి తాత్కాలికంగా నీరు నిలుపుదల చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న నీరు సామర్థ్యం కంటే మరో 200 క్యూసెక్కులు పెంచాలని సూచించారు. కాలువల్లో సాగునీరు సజావుగా పారుదలకు తాత్కాలిక సిబ్బందిని నియమించాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వంశధార ఆయికట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు. పలాస, మేఘవరం టెక్కలి, నందిగాం మండలాల పరిధిలో ఉన్న శివారు ఆయకట్టుకు నీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పరివాహక ప్రాంతాల్లో ఉన్న మండలాలకు మినహాయించి ముందుగా దిగువ ఆయికట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాల తెలిపారు. ప్రస్తుతం నారుమల్లు సిద్ధంగా ఉన్న ప్రాంతాల్లో రైతులు నాటులు వేసేందుకు వీలుగా నీరు అందించాలన్నారు. ఆ దిశగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. మరోవైపు కాలువలు గండ్లు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. వర్షాభావ పరిస్థితులను అంచనా వేసి అందుకు అనుగుణంగా మీరు విడుదల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహించవద్దు అన్నారు. రైతులు కు అవసరమైన ఎరువులు కూడా అందుబాటులో ఉంచామన్నారు. రైతులకు సాగునీరు అందించే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం ప్రత్యేక దృష్టి సాధించారన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రాజెక్ట్ చైర్మన్ అరవల రవీంద్ర, ఇరిగేషన్ అధికారులు స్వర్ణకుమార్, బి.శేఖర్, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వజ్రోత్సవాల ప్రచారానికి ఏపీయూడబ్ల్యూజే ప్రణాళిక

బ్రోచర్ ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జిల్లా ఏర్పడి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, వజ్రోత్సవాల కోసం ప్రచార కార్యక్రమం నిర్వహించాలని ఏపీయూడబ్ల్యూజే, జిల్లా కమిటీ ఒక ప్రణాళిక రూపొందించింది. దీనికి సంబంధించిన బ్రోచర్ ను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం జడ్పీ హాల్లో ఆవిష్కరించారు. జర్నలిస్టులు చేస్తున్న ఈ ప్రయత్నాన్ని ఆయన అభినందిస్తూ, అధికార యంత్రాంగం తరపున తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉత్సవాల కమిటీ కన్వీనర్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు విలేకరులతో మాట్లాడుతూ, ప్రచార ప్రణాళిక ఉద్దేశాన్ని వివరించారు. 1950 ఆగష్టు 15న శ్రీకాకుళం జిల్లా ఏర్పడిందని, డాక్టర్ జవహర్ రెడ్డి కలెక్టర్గా ఉన్నప్పుడు, 2000 సంవత్సరంలో స్వర్ణోత్సవాలు జరిగాయని గుర్తు చేశారు. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఉత్సవాలను ప్రారంభించారని, మూడు రోజుల పాటు జరిగిన ఉత్సవాలలో జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు తెచ్చిన ప్రముఖులను ఆహ్వానించి, ఘనంగా సత్కరించినట్టు తెలిపారు. వజ్రోత్సవాలను కూడా అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని ఆయన కోరారు. కలెక్టర్ కు కూడా ఇదే విషయం సూచించామని చెప్పారు. తెలుగు భాష, సంస్కృతులకు, క్రీడా, కళా రంగాలకు ఎంతో సేవ చేసిన ప్రముఖులను ధర్మారావు గుర్తు చేశారు. ఒక కళారూపం ద్వారా జిల్లా చరిత్ర, సంస్కృతి, జిల్లాలో జన్మించిన ప్రముఖుల సమాచారంతో ప్రచారం చేయాలని భావి స్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి చెన్నకేశవరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సిహెచ్ జగదీష్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పైడి బాలకృష్ణ, ఎం.వాసు, యూనియన్ రాష్ట్ర కౌన్సిలర్ కుంచి చిన్నారావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కనకల రామారావు, యూనియన్ కోశాధికారి బారు కుల శ్రీనివాసరావు, స్వామ్నా జిల్లా అధ్యక్షుడు సున్నం చిన్నారావు,గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎస్ నవచైతన్య, కోశాధికారి చౌదరి సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టులు పి.యోగేశ్వరరావు, జీవీ నాగభూషణ్, ఏ.చంద్రమోహన్, బి.మాధురి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలను సద్వినియోగపర్చుకొండి

ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : సోమవారం పాతపట్నం మేజర్ పంచాయతీలో మహేంద్ర డిగ్రీ కళాశాల ఆవరణలో నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా సోమవారం నిర్వహించారు. పాతపట్నం నియోజకవర్గం లో నైపుణ్యం ఉన్నత విద్య అభ్యసించినప్పటికి నిరుద్యోగులు వేలాది సంఖ్యలో ఉన్నారని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తుందన్నారు. ఇటువంటి జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకొని యువతీ యువకులు ఆయా పరిశ్రమంలో ఉద్యోగం సాధించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. వెనుకబడినపాతపట్నం నియోజకవర్గంలో ఇటువంటి జాబ్ మేళాలు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని అన్నారు. అరబిందో, అపోలో, టైర్స్తో పాటు సుమారు 15 కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళా ను నిర్వహించారు. పాతపట్నం, మెలియాపుట్టి, కొత్తూరు, హిరమండలం, ఎల్ ఎన్ పేట తో పాటు పలు గ్రామాల నుంచి సుమారు 200 మంది యువకులు ఈ జాబ్ మేళాకు హాజరయ్యారు. వారికి ఆసక్తి ఉన్న ఉద్యోగంలో వారు చేరాలని యువతకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర విద్య సంస్థల ఎండి శాసనపూరి మధుబాబు, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ సాయి, సెట్ సీఈవో ప్రసాద్ పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆర్అండ్బి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన రహదారులు మరియు భవనాల శాఖ అధికారులు, గుత్తేదారులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చేపడుతున్న పనులు, పార్కింగ్, డ్రైనేజీ పనులను పరిశీలించిన పలు సూచనలు జారీ చేశారు. పనులు వేగవంతం చేసి సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ సత్యనారాయణ, ఈఈ తిరుపతిరావు, గుత్తేదారు శ్రీరాం, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
శ్రీకాకుళం
మంగళవారం 29, జులై, 2025

ధర్మస్థలి దోషులపై సుప్రీం జడ్జితో విచారణ జరపాలి

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం ఉప్పలాం పంచాయతీ ఎకువూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్ ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి పుక్కల్ల అరేలమ్మ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక ధర్మస్థలిలో జరిగే నేరాలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టి దోషులందరిని కఠినంగా శిక్షించాలని అన్నారు. తక్షణమే సాక్ష్యరక్షణ, ఫిర్యాదుదారులందరికి, న్యాయవాదులకు రక్షణ కల్పించాలని, ఆ కాలంలో తప్పిపోయిన అమ్మాయిల కుటుంబ సభ్యుల ఫిర్యాదులపై సమగ్రంగా విచారించాలని పోలీసులను ఆదేశించాలని అన్నారు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితులు ఇంకెప్పుడు జరగకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.మాడికమ్మ, నీలవేణి, డి.బానమ్మ, లక్ష్మి, జి.గంగవేణి, పి.పూజ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ గల కార్యకర్తలే.. టీడీపీకి ఆస్తి..! : రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర - పలాస : నిజాయితీ గల కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి ఆస్తి అని..అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీకి అండగా ఉండడం వారి నిబద్ధతకు నిదర్శనమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం పలాస టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీష అధ్యక్షతన నిర్వహించిన 'సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్ళు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వందేళ్ల వరకు రాష్ట్రంలో టిడిపి సురక్షితంగా ఉండాలంటే ప్రస్తుతం కార్యకర్తలు వేస్తున్న అడుగులే పని చేస్తాయని అన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన అవినీతి కార్యక్రమాలన్నీ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, లిక్కర్ స్కామ్ లో వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వైసిపి నాయకులు దోచుకున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో సర్దార్ గౌతు లచ్చన్న, గౌతు శివాజీల పోరాటాల స్ఫూర్తితో పలాస ఎమ్మెల్యే శిరీష ధైర్యంగా ముందుకు వెళ్తున్నారని వారి వారసత్వం కొనసాగిస్తున్నారని కొనియాడారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం నాయకులు అనేక మందిపై తప్పుడు కేసులు బనాయించారని తెలిపారు. ఆపరేషన్ చేయించుకున్న రెండో రోజునే మంత్రి అచ్చేన్నాయుడును బలవంతంగా లాకెళ్లి దుర్మార్గంగా తప్పుడు కేసులు బనాయించి కారులో 12 గంటల పాటు ప్రయాణించి విజయవాడ తరలించాలని, తనపై కూడా హత్య కేసు నమోదు చేశారని చివరకు అధినాయకుడు చంద్రబాబు నాయుడు పై కూడా కేసు నమోదు చేశారని గుర్తు చేశారు. అయినా మొక్కవొని ధైర్యంతో ముందుకు వెళ్లామన్నారు. కూటమి ప్రభుత్వ విజయం చరిత్రలో లిఖించిన రోజు అని 175 స్థానాలు గాను 164 స్థానాలను గెలిపించి వైసీపీని ప్రజలు మట్టి కరిపించారని అన్నారు. ఏడాది క్రితం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 10 లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని, ఆస్తులు కూడా వైసీపీ

ప్రభుత్వం తాకట్టు పెట్టేసారని పేర్కొన్నారు. పరిపాలన దక్షత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఎక్కడ ఏ లోటు రాకుండా పరిపాలిస్తున్నారని, రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 64 లక్షల మంది వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు 34 వేల కోట్ల రూపాయలు పెన్షన్ల కోసమే ఖర్చు పెడుతున్నారని తెలిపారు. అర్హులైన రెండు కోట్ల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నారని, 68 లక్షల మందికి తల్లికి వందనం పథకం కింద పదివేల కోట్ల రూపాయలు అందజేశామని తెలిపారు. ఆగస్టు 15 నాడు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు మూడు విడతలుగా 20 వేల రూపాయలు వారి ఖాతాల్లోకి జమ అవుతాయని తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రం పారిశ్రామికంగా వెనకబడి పోయిందని గత టిడిపి పాలనలో పెట్టుబడి పెట్టేందుకు సుముఖత చూపించిన సింగపూర్ కంపెనీలు వెనుకంజ వేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిశ్రమల ఏర్పాటు పై దృష్టి సారించిందని దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు ఏర్పాటుకై పారిశ్రామిక వేత్తలతో ముందడుగు వేయించారని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటిస్తున్నారని అక్కడ పారిశ్రామిక వేత్తలతో సమావేశమై ఆంధ్రప్రదేశ్ కు ఇబ్బడి ముబ్బడిగా పెట్టుబడులు తెచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. కేంద్రంతో పలుమార్లు చర్చలు జరిపి అమరావతి, పోలవరం పూర్తి చేసేందుకు అధిక శాతం నిధులను తీసుకురావడంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. పలాస మండలంలో ఆఫ్ షోర్ రిజర్వాయర్ పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఇప్పటికే పలాస నియోజకవర్గం అభివృద్ధికై ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి మేరకు ప్రభుత్వం 550 కోట్లు రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో అర్హులై ఉండి ఇల్లు లేని పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలాలను కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అలాగే 2014-19 కాలంలో నిర్మించి అసంపూర్తిగా నిలిచిపోయిన కాలనీ ఇళ్లకు బిల్లులు కూడా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి తెలుగుదేశం కార్యకర్తపై ఉందని ఆ దిశగా అడుగులు వేయాలని కోరారు. అంతకు ముందు పలాస చేరుకున్న మంత్రి కొల్లు రవీంద్రకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, జిల్లా టిడిపి కార్యదర్శి పి విఠల్, సిహెచ్ సి డైరెక్టర్ దడియాల నరసింహులు, పట్టణ అధ్యక్షులు బడ్డ నాగరాజు స్వాగతం పలికారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ చౌదరి బాబ్జి, రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షులు లోడగల కామేశ్వరరావు యాదవ్ లతో పాటు పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలి

- వ్యవసాయానికి 'ప్రభుత్వ డ్రోన్' సాయం - మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ఆరుగాలు శ్రమించే రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం 80% రాయితీపై రైతులకు "డ్రోన్" అందస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చనాయుడు అన్నారు. సోమవారం నిమ్మాడలో తన క్యాంపు కార్యాలయం ఆవరణలో వ్యవసాయానికి ఉపయోగించే డ్రోన్ ను ఆయన ప్రారంభించారు. డ్రోన్ పనితీరును పరిశీలించి నందిగాం మండలం నరేంద్రపురం రైతులకు అంజూరైన డ్రోన్ ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగుకు సాంకేతికతను జోడిస్తే కూలి ఖర్చులు, సమయం ఆదా అవుతుందన్నారు. ఒక ఎకరాలు పురుగుల మందు పిచికారి చేయడానికి డ్రోన్ కు 7 నిమిషాలు సమయం తీసుకుంటుందని చెప్పారు. అదే రైతు భుజాన వేసుకొని స్ప్రే చేయాలంటే రెండు గంటల సమయం తీసుకుంటుంది అన్నారు. ప్రతి ఒక్క రైతు కాలానుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. పంటల పెరుగుదల, తెగులు నియంత్రణకు, పర్యవేక్షించడంతోపాటు, దిగుబడి పెంచడానికి డ్రోన్లు ఎంతో సహాయపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం "నమో డ్రోన్ దీదీ" పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా దానికి సంబంధించి బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ్ స్వామి, జగన్మోహన్రావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంగీత కళాకారుడు ఆదినారాయణకు ఘన సన్మానం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం కపాసుకుద్ది గ్రామంలో వెలసి ఉన్న శ్రీరామ లింగేశ్వర ఆలయ ప్రాంగణంలో ఇచ్ఛాపురం మండలం టి బరపురం గ్రామానికి చెందిన ప్రముఖ జానపద సంగీత గురువు తిప్పన ధనుంజయ రెడ్డి దంపతులకు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేపట్టారు.అనంతరం సంగీత కళాకారుల సమ్మేళనంతో 12 గంటల అర్ధ ఏకాహం భజన కార్యక్రమ నిర్వహించారు. నెలవంక వాస్తవ్యులు సంగీత గురువు కొత్తపల్లి ఆదినారాయణని ప్రత్యేకంగా ఆహ్వానించి గ్రామస్తులు, పంచాయతీ సర్పంచ్,స్థానిక కళాకారుల చేతుల మీదగా ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కాయ భీమసేన్ మాట్లాడుతూ మంచి సంగీత కళాకారుడు కళాభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారని కొనియాడారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తోట ధర్మరాజు,పులకల శ్రీ రాములు, చందాన పూర్ణ చంద్రుడు, కూర్మారావు, దాస్ రాలో, చలపురాయి ఏకాంబరం, చలవరాయి వినోద్ కుమార్,నర్తు లక్ష్మణరావు,నర్తు గంగయ్య, నర్తు రంగయ్య,బోర రామారావు, డోట్ల వెంకటేశం, గొనప రామ్మోహన్,పాతిన వెంకటరావు, కొప్పల హేమంత్, గుజ్జు కూర్మారావ్, శాడి హేమ సుందర్, కొత్త లావణ్య రెడ్డి, బతకల జయమ్మ, నీలాద్రి దాస్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయ విద్యాలయ ఎంట్రన్స్ దరఖాస్తుల గడువు పెంచాలి

విశాలాంధ్ర - ఆముదాలవలస : జూలై 29తో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియనున్న జవహర్ నవోదయ విద్యాలయ స్కూల్‌లో 6వ తరగతి ఎంట్రన్స్ దరఖాస్తుల స్వీకరణకు మరింత గడువు పెంచాల్సిన అవసరముందని చైల్డ్ రైట్స్ అవే ర్నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రితో పాటు నవోదయ విద్యాలయ సంస్థ ప్రధాన కార్యాలయానికి లేఖలు వ్రాసినట్టు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా ల్లో చాలా తక్కువ సంఖ్యలో దరఖాస్తులు అందాయని అలాగే విశాఖ జిల్లాలో గత ఏడాది 9088 మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తులు చేసుకోగా,మరో రెండు రోజుల్లో ఈ గడువు ముగుస్తుండడం తో ఇప్పటివరకు 2355 మంది నుండి మాత్రమే దరఖాస్తులు అందడం విచారకరమని అన్నారు,ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉందని అన్నారు,దీనిని దృష్టిలో ఉంచు కొని వేలాది దరఖాస్తులు రావాల్సి ఉండగా,తక్షణమే దరఖాస్తుల గడువు పెంచాల్సిన ఆవశ్యకతపై కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రితో పాటు నవోదయ విద్యాలయ సమితి కేంద్రానికి చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం తరపున లేఖలు వ్రాసిన నేపథ్యంలో తమ వాదనతో ప్రభుత్వం మరింత గడువును పెంచు తుందన్న ఆశాభావంతో ఉన్నామని సీతారాం అన్నారు.

ఖేలూద్ పోటీల్లో కవిటి బాలికలు ప్రతిభ

విశాలాంధ్ర - కవిటి : భారతీయ విద్యా కేంద్రం వారు సంభాగ్దాయి ఖేల్ కూద్ పోటీలు తే 27.07.25 దిన శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాల బివికే పాఠశాలల 6,7 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో కవిటి బివికేకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. బాలికల విభాగంలో హైజంప్లో ఎస్. చైత్ర ప్రథమస్థానం, షార్ట్పుట్లో అక్షయ ప్రథమస్థానం, బాలుర విభాగంలో డిస్కో వికాష్ ప్రథమస్థానం, రన్నింగ్లో హరీష్ ద్వితీయస్థానం, కబడ్డీలో అక్షయ టీం ప్రథమస్థానం సాధించారు. ఈ విద్యార్థులు ఆగస్టు 9, 10 తేదీలలో నిర్వహించే సమితి స్థాయి ఖేల్ కూద్ పోటీలకు ఎంపికైనారు.వారికి సోమవారం పాఠశాల వద్ద కరస్పాండెంటు బల్లెడ కృష్ణారావు ఆధ్వర్యంలో బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో దాసప్ప, పి.జానకిరామయ్య, ప్రధానాచార్య ఎం.అనిల్, ఉపాధ్యాయులు శిరీష, మాణికమ్మ,సుహాసిని, జ్యోతి, కృష్ణకుమార్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ జర్నలిస్టుగా మాధవ్ ఎంపిక

విశాలాంధ్ర - మెళియాపుట్టి : ప్రతి ఏటా సాహితీ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మోటూరు హనుమంతురావు స్మారక ఉత్తమ జర్నలిస్ట్ అవార్డుకు మండలంలో ఆంధ్రజ్యోతి విలేకరిగా పనిచేస్తున్న గేదెల మాధవరావును ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన సహచర విలేకరులు మాధవరావు స్వగృహంలో సోమవారం దుశ్శాలువులతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి నరసింహ ప్రసాద్ పండా, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ప్రతినిధి వాసు, జనసేన పార్టీ నాయకులు బాలరాజులు దుశ్శాలువలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అయితం మురళి, మాడుగుల వరప్రసాద్, అనపాన నాగిరెడ్డి, డోల క్రాంతి, గూడ రామారావు, జీ జగదీష్, ఎస్. జగదీష్, చాణిక్య, బూరగాన చిన్నబాబు, శంకర్, ఎంపీడీవో సిబ్బంది, బాలరాజు, చంటి, ప్రశాంత్, సత్యనారాయణ రాథో తదితరులున్నారు.

డీజీఈని కలసిన సందర్భంగా పలు విద్యా సమస్యలపై వినతి



విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి బీటీఏ శ్రీకాకుళం శాఖ ప్రతినిధులు డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ డా. కె.వి. శ్రీనివాసులు రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారు పలు విద్యా సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. ముఖ్యంగా అన్ని తరగతులకూ ఎఫ్ - 1" సిలబస్ తగ్గించాలన్నా, సోషల్ స్టడీస్ సబ్జెక్టులోని అనవసరమైన పాఠ్యాంశాలను తొలగించాలన్నా, ఉపాధ్యాయుల బోధన సౌలభ్యం కోసం టీచర్ కాపీలు (టెక్స్ట్ బుక్స్) అందించాలని కోరారు. అదేకాగా, హైస్కూల్స్‌లో ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థులను మధ్యాహ్నం 3:30 గంటలకు విడిచిపెట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డీజీఈ శ్రీనివాసులు రెడ్డి ఈ అంశాలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బీటీఏ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సీర రమేష్ బాబు, ఇతర మిత్ర సంఘాల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో బాధితులకు సత్వరమే న్యాయం అందించాలి

జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ప్రజా సమస్యల పరిష్కారంలో బాధితులకు సత్వరమే న్యాయం అందించాలి అని పోలీస్ అధికారులని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం"నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతలు నుండి వచ్చిన 52 మంది పిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదుల గురించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఫిర్యాదులన్నింటిపై తీసుకున్న పరిష్కార చర్యలు, పూర్తి వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, మోసాపూరితమైన, ఆస్తి తాగదాలు, కొట్లాట, ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు స్వీకరించడం జరిగింది.

అర్జీలు పరిష్కారం వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. పలు శాఖల సమస్యల పై 98 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి.శ్రీధర్ రాజ ఉన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కూటమి పాలనలోనే గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - కవిటి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని సిలగాం పంచాయతీలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల ముందిచ్చిన హామీలను నెరవేర్చామని తెలిపారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్ఆర్యు సిసి మెంబర్ శ్రీనివాస్ రౌళో, భీమా రావు రౌళో, కోరాడ లక్ష్మి, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూపన్ పద్ధతిలో ఎరువుల పంపిణీ

విశాలాంధ్ర - కవిటి : జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఎరువులు కూపన్ పద్ధతిలో పంపిణీ చేయడం జరుగుతుందని ఏవో పిరియా.శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు సరఫరా వద్ద రద్దీ నివారించటానికి ఈ చర్యలు తీసు కోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలో యూరియా 65 ఎంటీ, కాంప్లెక్స్ 40 ఎంటీ,డీఏపీ 20 ఎంటీ అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో వీఏఏ, వీహెచ్ఏలను సంప్రదించి కూపన్ తీసుకోవాలని అన్నారు. మంగళవారం నుంచి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - కవిటి : 30వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు 11 కేవి బొరివంక ఫీడర్ నందు ఆర్‌డిఎస్ఎస్ పనులు నిమిత్తం విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యగ్నేశ్వర రావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కావున బొరివంక సబ్ స్టేషన్ పరిధిలోని బొరివంక ఎగువ వీధి, బొగిడియాపుట్టుగ, మునిపుట్టుగ, దూగానపుట్టుగ, తుంగానపుట్టుగ, మరియు కొర్రాయిపుట్టుగ గ్రామాలకు, విద్యుత్ వ్యవసాయ కనెక్షన్లు కు అంతరాయం కలుగునని విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.

అభివృద్ధిని చూడలేకే వై.సీ.పీ నేతలు అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారు

టి.డి.పి రాష్ట్ర కార్యదర్శి గోవిందరాజులు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే వై.సి.పి నేతలు అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. సోమవారం ఆయన స్థానిక ఎన్టీఆర్ భవన్లో విలేకరులతో మాట్లాడారు. గడచిన ఐదేళ్ల పాలనలో వై.సి.పి నేతలు విశాఖపట్నంను దోచుకుతున్నారని, అక్రమ కట్టడాలను నిర్మించి, అరాచకాలు సృష్టించారని, ఇప్పుడు నంగనాచికబుర్లు ఆడుతూ, విశాఖపట్నం ని తెలుగుదేశం పార్టీ నేతలు దోచేస్తున్నారంటూ విమర్శలు చేస్తున్నారన్నారు. ఇటీవలే గుడివాడ అమర్నాథ్ రెడ్డి చేసిన విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విశాఖపట్నంను హైదరాబాద్ రీతిలో అభివృద్ధి చేయాలని కలలు కని ఉండవచ్చునని, కానీ గడచిన ఐదేళ్లలో ఆయన కుమారుడు అందుకు విరుద్ధంగా విశాఖపట్నంను అడ్డాగా చేసుకుని అరాచక పాలన సాగిస్తూ, విశాఖపట్నం అరాచక పట్టణంగా తయారు చేశారన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, అందుకే గడచిన ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పారని, ఇప్పుడు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసినా ఇంకా బుద్ధి లేకుండా తప్పుడు ప్రసంగాలు చేయడం తగదన్నారు. కూటమి పాలనలో రాష్ట్రం ఎంతో పురోభివృద్ధి చెందుతుందని, అభివృద్ధిలో 20 ఏళ్ల వెనక్కి వెళ్లిన రాష్ట్రాన్ని మళ్లీ పురోగతికి తీసుకువస్తున్నామని, రాష్ట్రంలో పోలవరం, అమరావతి రాజధాని, ప్రపంచంలోని పేరుగాంచిన ఐ.టి కంపెనీలు తో మున్ము ందుకు సాగుతుందని, ఉత్తరాంధ్ర చూసుకుంటే విశాఖపట్నం రైల్వే జోన్, భోగాపురం ఎయిర్పోర్ట్, మూలపేట పోర్టు, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, ఆఫ్సోర్ రిజర్వాయర్ తోపాటు, గ్రామీణ రహదారుల నిర్మాణం తో పటు

అనేక అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి అన్నారు. ఎం.పీ. రామ్మోహన్ నాయుడుకు విమాన యాన శాఖ అప్పజెప్పడంతో ఆ శాఖ ఎంతో పురోభివృద్ధి చెందుతుంది అన్నారు. రాష్ట్రంలో అచ్చెన్నాయుడుకు పలు శాఖలు అప్పజెప్పడంతో వ్యవసాయ, మత్స్య తో పాటు పలు శాఖలు కు ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటూ, యాంత్రికరణ విధానాల్లో ముందుకు సాగుతున్నారని, ఇటీవలే బర్లీ పొగాకు, తోతాపురి మామిడి రైతుల గిట్టుబాటు ధర విషయంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు ఎంతో మేలు చేశారని ఇంతకంటే ఏ నాయకుడు ఏం చేయగలుగుతాడని ఆయన ప్రశ్నించారు. గురివింద గింజ సందాన ఐదేళ్లు ఐదేళ్లు వైసిపి నేతలు చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారని, ఇప్పుడు వారు ఏమి చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరనరు. ఐదేళ్లపాటు గ్రామాల్లో తట్టెడు మట్టి వేయకపోవడం, కనీసం డ్రైయిన్లలో కూడిక తీయకపోవడం, వీధిలైట్లు వెయ్యకపోవడం వంటివి ఇంకా ప్రజలు మర్చిపోలేదని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని, తప్పుడు ప్రచారాలు, విమర్శలు విరమించుకోవాలని గోవిందరాజులు హితువు పలికారు.

రానున్న మూడేళ్లలో ప్రతి కుటుంబానికీ ఇల్లు ఉండేలా చూడాలి

ఎస్ఎస్ఎల్ఆర్ అదనపు డైరెక్టర్ గోవిందరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రానున్న మూడు సంవత్సరాల్లో జిల్లాలో అర్హత గల ప్రతీ కుటుంబానికి ఇల్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర స్థాయి సర్వే, భూమి నమోదు విభాగం (ఎస్ ఎస్ ఎల్ ఆర్) అదనపు సంచాలకుడు ఆర్. గోవిందరావు సూచించారు. స్థలాలు అందుబాటులో లేని పట్టణ ప్రాంతాల్లో టిడ్కో గృహాల ద్వారా నివాస సదుపాయాలు కల్పించాలని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ, రీసర్వే, పీజీఆర్ఎస్, హౌసింగ్ తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ వేదికగా వచ్చిన ప్రతి అర్జీపై తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అర్జీలు పరిష్కారంలో జాప్యం తగదని స్పష్టం చేశారు. 2019 కన్నా ముందే అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి రెగ్యులరైజేషన్ పూర్తిచేయాలి. ఈ ప్రక్రియను డిసెంబర్ 2025 నాటికి ముగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సర్వే సంబంధిత అంశాలపై భౌతికంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు. షెడ్యూల్డ్ కులాల హాబిటేషన్ల వద్ద శ్మశాన వాటికలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన చోట రహదారులు లేకపోతే నరేగా పథకం ద్వారా మార్గాలు ఏర్పాటుచేయాలని సూచించారు. ఆక్రమణలు ఉంటే తొలగించాలని స్పష్టం చేశారు.

రీసర్వే - గ్రామ సరిహద్దులకు గడువులు...

రిసర్వే 2.0 డిసెంబర్ 27 నాటికి పూర్తి కావాలని, ఆగస్టు 5 నాటికల్లా గ్రామ సరిహద్దుల ఖరారును పూర్తి చేయాలని సూచించారు. జాయింట్ ఎల్పీఎం, సబ్ డివిజన్ వంటి కీలక విభాగాల్లో పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి అర్హులైన వ్యక్తికి కుల ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా ఇవ్వాలి. దీనిపై తహసిల్దార్లు గమనించాలి. ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే పూర్తిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డీవోలు సాయి ప్రత్యూష, కృష్ణ మూర్తి, వెంకటేష్, సర్వే, గృహనిర్మాణ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుకి నియోజకవర్గ పార్టీ అభినందనలు

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు నేతలను ప్రోత్సహించి వారికి సముచిత స్థానం కల్పించడం లో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని ఇటీవల తెలుగుదేశం పార్టీలో వివిధ స్థాయిల్లో పార్టీ, సంస్థాగత పదవులు పొందిన నాయకులు గోవా గవర్నర్గా అశోక్ గజపతిరాజును నియమించడంపై అభినందనలు తెలుపుతూ సోమవారం నాడు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఉత్తరాంధ్రను అన్ని రంగాల్లో ముందుకు నడిపించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని అందులో భాగంగానే స్థానిక నాయకులకు కూడా రాష్ట్ర జాతీయ స్థాయిలలో సముచిత స్థానాన్ని కల్పించడం జరిగిందన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతిరాజును గోవా గవర్నర్గా ఎంపిక చేయటం అందుకు నిదర్శనం అన్నారు. విద్యాసంస్థలకు, ఆలయాలకు వేల ఎకరాల భూమిని కేటాయించి వారి సేవా గుణాన్ని ప్రదర్శించిన అశోక్ గజపతి రాజుకు సముచిత స్థానం లభించిందని పార్టీ నాయకులు అన్నారు. డిసిసిబి అధ్యక్షులు శివాల సూర్యం, పార్టీ కార్యాలయ కార్యదర్శి మొదలవలస రమేష్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు, లీగల్ సెల్ ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోర గోవిందరావు, పొందూరు ఆముదాలవలస ఆముదాలవలస పట్టణం సరుబుజ్జిలి బూర్జ మండల పార్టీ అధ్యక్షులు తదితరులు అశోక్ గజపతి రాజుకు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

కూటమి ప్రభుత్వం మోసాలపై ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - నందిగాం : ప్రజలకు పథకాల కావాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రావాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి అన్నారు. మండలం పెద్ద తామరపల్లి మద్దిలవానిపేట రతజన బొడ్డపాడు బెల్లుకొల బైరిబొడ్డపాడు సవరనీలపురం గ్రామాల్లో సోమవారం బాబు సూరికి మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తమరి దేవేంద్రావు జడ్యడ జయరాం అంబొడి విష్ణు పాల్గొన్నారు.

రామకృష్ణ సేవా సమితి నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని తొలుసూరుపల్లి గ్రామంలో ఉన్న శ్రీ రామకృష్ణ సేవా సమితి నూతన అధ్యక్షులు గా నూక కనకారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గునా వేణుగోపాలరావు, ప్రధాన కార్య దర్శిగా సిగిలివల్లి పురుషోత్తం ఠాగూర్, సహాయ కార్యదర్శిగా మంచాల ధనుంజయ, కోశాధి కారిగా నక్కుల జగ్గారావు, సహాయ కోశాధికారి రటి ప్రకాష్ రావు వీరితో పాటు పది మంది కార్యవర్గ సభ్యులను నూతనంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రైస్తవ సంఘాల ఆధ్వర్యాన క్లీన్ అండ్ గ్రీన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జిల్లా పాస్టర్స్ మరియు లీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన శ్రీకాకుళం క్రైస్తవుల సమాధుల తోటలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాకుళం టౌన్ బరియల్ గ్రౌండ్ నూతన కార్యవర్గం, పట్టణ మరియు మండల పరిధిలో ఉన్న క్రైస్తవ సంఘాలు, విశ్వాసుల సహకారంతో స్థానిక సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ వద్ద ఉన్న సమాధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బిషప్ కృపానందం, బ్రదర్ డి.వి.డి.వి.కుమార్, విక్టర్ జోసెఫ్, బిషప్ జాన్ దేవిడ్, బిషప్ డాక్టర్ కె.విశ్వాసరావు, వారితోపాటు శ్రీకాకుళం పట్టణ బరియల్ గ్రౌండ్ నూతన కార్యవర్గం నాయకులు డీబీడీబీ కుమార్, బ్రదర్ మోషే, ఎల్.ప్రకాశ్ రావు, బిషప్ ఫిలిప్, పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు చల్లా కరుణాకర్ రావు, కార్యదర్శి జాకబ్ అధికారి, కోశాధికారి మోహన్ రావు, ఆయా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.